కేసీఆర్ కటౌట్‌కు నిప్పంటించే యత్నం

మతిస్థిమితం లేని వ్యక్తిగా గుర్తింపు

బంజారాహిల్స్, ఏప్రిల్ 29 : బంజారాహిల్స్‌లోని తెలంగాణభవన్ వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ కటౌట్‌కు నిప్పు పెట్టేందుకు యత్నించిన ఘటన కలకలం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే.. తెలంగాణ భవన్ వద్ద జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో సుమారు 50 అడుగుల ఎత్తైన కేసీఆర్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి 10.15 ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి కటౌట్ వద్దకు చేరుకుని నిప్పంటించేందుకు యత్నించాడు. ఈ విషయాన్ని గమనించిన ఓ వ్యక్తి అతడిని అడ్డుకోవడంతో కటౌట్ పాక్షికంగా దెబ్బతింది. ఫిర్యాదు అందుకున్న బంజారాహిల్స్ పోలీసులు సంఘటనా స్థలంతో పాటు సమీపంలోని సీసీ పుటేజీని పరిశీలించి మంగళవారం ఉదయం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కటౌట్‌కు నిప్పంటించిన వ్యక్తిని తిరుపతిలోని గాంధీపురం ప్రాంతానికి చెందిన యువకుడు యడవల్లి రాజా అని గుర్తించారు. అతడు క్యాన్సర్ ఆస్పత్రి సమీపంలో ఫుట్‌పాత్‌పై ఉంటాడని, మతిస్థిమితం సరిగాలేనట్లు తేలింది. కటౌట్‌ను కాల్చే సమయంలో అడ్డుకున్న వ్యక్తిని బళ్లారికి చెందిన మంజునాథగా గుర్తించారు.

బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్ వద్ద బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కటౌట్

బర్త్‌డే వేడుకలు మూడు రోజుల్లోనే..

అంతలోనే పుట్టెడు శోకం
క్వారీ గుంతలో పడి యువకుడి మృతి

జవహర్‌నగర్, ఏప్రిల్ 29: మూడు రోజుల్లోనే పుట్టిన రోజు వేడుకలు ఉన్నాయని.. రీల్స్ చేసుకుని పుట్టినరోజును ఘనంగా జరుపుకుందామని కలలు కన్నా ఓ యువకుడి సంతోషం క్వారీ గుంత రూపంలో మృత్యువు కబలించింది. ఈ విషాద ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి మల్కారంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కౌకూర్ భరత్‌నగర్‌లో దొపరివాడ రమేష్, భార్య వాణి, ఇద్దరు కుమారులు, కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. చిన్న కుమారుడు తరుణ్ (17) ఇటీవల ఇంటర్ పూర్తి చేశాడు. తరుణ్ పుట్టిన రోజు వేడుకలు మూడు రోజుల్లోనే ఉండటంతో ఫొటోషూట్ కోసం గూగుల్‌లో వెతికాడు. జవహర్‌నగర్ మల్కారంలో గుట్టలు, పక్కనే క్వారీ గుంత కనిపించడంతో ఐదుగురు స్నేహితులతో కలిసి సోమవారం అక్కడికి చేరుకున్నారు. గుట్టలపై కొందరు మిత్రులు ఫొటోలు దిగుతుండగా తరుణ్, మరో స్నేహితుడు కలిసి క్వారీ గుంతలోకి దిగడానికి ప్రయత్నించారు. తరుణ్‌కు లోతు తెలియకపోవడంతో ఈతరాక మునిగిపోయాడు.అతడిని బయటకు తీసేందుకు స్నేహితులు ప్రయత్నం చేసిన ఫలితం లేకుండాపోయింది. వెంటనే కుటుంబసభ్యులకు, జవహర్‌నగర్ పోలీసులకు సమచారం అందించారు. సోమవారం రాత్రి కావడంతో మృతదేహాన్ని బయటకు తీయడానికి సాధ్యం కాలేదు. మంగళవారం ఉదయం డీఆర్ఎఫ్ బృందాలు, జవహర్‌నగర్ పోలీసులు సాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. ఈ విషయమై పోలీసులను వివరణ అడగ్గా కుటుంబసభ్యులు ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

తరుణ్ (ఫైల్)

విద్యావంతులే.. గంజాయి స్మగ్లర్లు..!

అదనపు ఆదాయం కోసం అడ్డదారులు
డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్ట్ చేసిన హెచ్‌న్యూ విభాగం
రూ.1.4 కోట్ల విలువచేసే డ్రగ్స్, గంజాయి స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న హైదరాబాద్ కమిషనరేట్ క్రైమ్ విభాగం అడిషనల్ సీపీ విశ్వప్రసాద్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర

సిటీబ్యూరో, ఏప్రిల్ 29(నమస్తే తెలంగాణ): వాళ్లంతా ఉన్నత విద్యావంతులు.. ఒకరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, మరొకరు ఐఐఐటీలో బిటెక్ పూర్తిచేశారు. ఇంకొకరు ఆర్కిటెక్, మరొకరు ఆర్కిటెక్ కాగా.. వీరంతా తమ చదువులకు తగ్గ ఉద్యోగాల్లో ఆదాయం తక్కువగా వస్తుందని ఈజీ మనీ కోసం అడ్డదారులు తొక్కారు. ప్రమాదకర హైడ్రోపోనిక్ గంజాయిని సరఫరా చేయడం, అమ్మకాలు చేయడం ద్వారా అధిక ఆదాయం కోసం అర్రులుచాచి చివరకు పోలీసులకు చిక్కారు. హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, టాస్క్‌ఫోర్స్, నల్లకుంట పోలీసుల జాయింట్ ఆపరేషన్‌లో భారీగా డ్రగ్స్, గంజాయి పట్టుబడ్డాయి. ఇందుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ కమిషనరేట్ క్రైమ్ విభాగం అడిషనల్ సీపీ విశ్వప్రసాద్‌విశ్వప్రసాద్, టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైఎస్ సుధీంద్రలు మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తాము నిర్వహించిన జాయింట్ ఆపరేషన్‌లో రూ.1.4కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయిలు పట్టుబడ్డాయని, వినియోగదారులే డ్రగ్స్ పెడ్లర్లుగా మారుతున్నారని విశ్వప్రసాద్ తెలిపారు. ఉన్నత విద్యావంతులు డ్రగ్స్ పెడ్లర్లు, సప్లయిర్స్‌గా మారడం ఆశ్చర్యకరంగా ఉందని, తాము సంపాదించే సంపాదన సరిపోక అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కినట్లు అడిషనల్ సీపీ తెలిపారు. అంతర్రాష్ట్రీయ డ్రగ్ సప్లయర్ మధ్యప్రదేశ్ జబల్పూర్‌కు చెందిన హర్షవర్ధన్ శ్రీవాస్తవ అలియాస్ హర్ష్ పూణెలోని ఆయోజన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి బీఆర్క్ పట్టా పొందారు. ఈసమయంలో అధికంగా డబ్బు అవసరమై తను చేస్తున్న ఆర్కిటెక్చర్ ఇంటర్న్‌షిప్ ఆపేసిన హర్షవర్ధన్ డబ్బు సంపాదన కోసం రెడిట్ కమ్యూనిటీ ద్వారా డ్రెట్ మార్కెట్ నుంచి డ్రగ్స్‌ను ఎలా సేకరించాలి, సరఫరా చేయాలో నేర్చుకున్నాడని విశ్వప్రసాద్ తెలిపారు. హర్షవర్ధన్ ఒక్కరోజే పదిలక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సాక్షన్ యాప్ ద్వారా బదిలీ చేశాడని, డీటీడీసీతో పాటు ఇతర కొరియర్ల ద్వారా డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు. ఇందులో పోలీసుల కళ్లు కప్పేలా హవాలా ఆపరేటర్స్, క్రిప్టో కరెన్సీ ప్రమేయం ఉందన్నారు. మరో డ్రగ్ పెడ్లర్ చెన్నైకి చెందిన శ్రీనివాసరాహుల్ అలియాస్ రాహుల్ చెన్నైలో ఐటీఎంప్లాయిగా పనిచేస్తున్నాడు. అతనికి గంజాయి తీసుకునే అలవాటు ఉండడంతో కొన్ని రోజుల తర్వాత గంజాయి పెడ్లర్‌మరియు రవాణాదారుగా మారాడని విశ్వప్రసాద్ చెప్పారు. దీంతో అతను చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లలో డ్రగ్స్ పెడ్లర్స్‌కు సప్లై చేసేవాడని , స్నాప్‌చాట్, వివిధ యాప్స్ ద్వారా ఎక్కువగా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నాడని పోలీసులు పేర్కొన్నారు. లోకల్ డ్రగ్ పెడ్లర్ అభిషేక్ ఐఐఐటీ రాయ్‌పూర్ నుంచి బిటెక్ కంప్లీట్ చేశాడు. డ్రగ్స్ వాడే క్రమంలో శ్రీనివాసరాహుల్, హర్షవర్ధన్ ద్వారా ఓజీని, మ్యాజిక్ మష్రూమ్స్‌ను ప్రొక్యూర్ చేసి సిగ్నల్ యాప్ ద్వారా వారితో సంప్రదింపులు జరపడం, హవాలా ద్వారా డబ్బులు పంపేవాడని విశ్వప్రసాద్ వెల్లడించారు. ఈక్రమంలో సికింద్రాబాద్‌కు చెందిన ధావల్‌తో పాటు మరికొంత మంది గంజాయి వినియోగదారులకు నేరుగా అభిషేక్ అందించేవారని , అంతేకాకుండా మరో సబ్‌పెడ్లర్ సికింద్రాబాద్‌కు చెందిన అభిషేక్ కుమార్ ద్వారా మరికొందరికి అమ్మేవారని, అభిషేక్ కుమార్ తాను చెన్నై సత్యభామ ఇన్‌స్టిట్యూట్ నుంచి బీఆర్క్ పట్టా పొంది లైసెన్స్‌డ్ ఆర్కిటెక్‌గా పనిచేస్తూ అధిక డబ్బుల కోసం డ్రగ్స్ సప్లై చేసేవాడని విశ్వప్రసాద్ తెలిపారు. ఈ డ్రగ్ పెడ్లర్లంతా ఉన్నత చదువులు చదివి జల్సాలు,ఈజీమనీ కోసం డ్రగ్ పెడ్లర్లుగా మారారని ఆయన చెప్పారు. విశ్వసనీయ సమాచారం మేరకు నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పెడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పెడ్లర్ శ్రీనివాసరాహుల్, లోకల్ పెడ్లర్స్ అభిషేక్, దవల్‌ను అదుపులోకి తీసుకున్నామని,ఈ దాడుల్లో 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా, 44 ఎల్ఎస్‌డి బోల్డ్‌స్, 10వేల రూపాయల డబ్బు, 6 మొబైల్స్, 2 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హెచ్‌న్యూ ఇన్‌స్పెక్టర్ జీఎస్ డానియల్, ఎస్ ఐ వెంకట్రాములు, నల్లకుంట ఎస్‌హెచ్‌ఓ జగదీశ్వర్‌రావు, ఎస్ఐ శ్రీనివాసరావులతో పాటు హెచ్‌న్యూ, నల్లకుంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

మాట్లాడుతున్న కర్నాటి సాయిరెడ్డి

సిటీబ్యూరో, ఏప్రిల్29, (నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నప్రసన్న పట్ల జరిగిన దాడి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మీద జరిగిన దాడిగా పరిగణించి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఆరోగ్య శాఖ మంత్రి తక్షణం స్పందించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని,తెలంగాణ మెడికల్ మరియు పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కర్నాటి సాయిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ రాష్ట్ర ఎక్సిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబాస్ అటెండెన్స్ విధానం ఫీల్డ్ సిబ్బంది విధులకు ఎంతమాత్రం సరిపడేదికాదని, ఖమ్మం జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సందర్భంలో ఈ విధానం ఫెయిల్ అయిందని, అధికారులు చెబుతున్నట్లు అక్కడ విజయవంతం కాలేదన్నారు. డీపీహెచ్, ఎఫ్‌డబ్ల్యూ పరిధిలోని అన్ని క్యాడర్ల సీనియారిటీ లిస్టులు తప్పుల తడకలని, ఈ లిస్టులలో చనిపోయినవారు. ఇప్పటికే ఆ క్యాడర్లో ప్రమోషన్ పొందిన వారు, రిటైర్డ్ వారి పేర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకుండా ఉద్యోగాలను అయోమయంలో ఉంచుతున్నారని అక్షేపించారు. 24/7 పని చేస్తున్న కాంటింజెంట్ వర్కర్లను నెలకు రూ 5400 జీతంతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని, వీరిని ఫుల్టైమ్ వర్కర్లుగా మార్చినట్లైతే కనీసం రూ.10వేల జీతం వచ్చే అవకాశం ఉందని వెంటనే తగు చర్యలు తీసుకొని ప్రతి కాంటింజెంట్ వర్కర్కు ఫుల్ టైమ్ వర్కర్స్ ఆర్డర్స్ ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లాలో 11 మంది ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంలకు 10 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖలో అధికారం అంతా రాష్ట్ర కేంద్రంలో కేంద్రీకృమైందని, అందువల్ల చివరి క్యాడర్ ఉద్యోగులు సైతం మంత్రిగారిదాకా వెళితే తప్ప పరిష్కారం దొరకని పరిస్థితులు నెలకొన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ డిశ్చార్జ్

శ్రీతేజ్

సిటీబ్యూరో, ఏప్రిల్ 29,(నమస్తే తెలంగాణ): సంధ్య థియేటర్ తొక్కిసలాట బాధితుడు శ్రీతేజ్ మంగళవారం కిమ్స్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. సికింద్రాబాద్ కిమ్స్ వైద్యులు ఆ బాలుడిని డిశ్చార్జ్ చేసి రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించారు. గతేడాది డిసెంబర్ 4న పుష్ప-2 చిత్రం చూసేందుకు శ్రీతేజ్ తల్లిదండ్రులతోపాటు సంధ్య థియేటర్‌కు వెళ్లాడు. అక్కడ జరిగిన తొక్కిసలాటలో శ్రీతేజ్ తల్లి రేవతి మృతి చెందగా..ఆ బాలుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే..4నెలల 25 రోజులపాటు ఆసుత్రిలోనే ఉన్నాడు. బాలుడి డిశ్చార్జ్ విషయం గురించి కిమ్స్ పీఆర్ఓను సంప్రదించగా ఆయన తానకేమి తెలియదంటూ విషయాన్ని దాటవేయడం గమనార్హం.

కూకట్‌పల్లిలో ఆటోట్రాలీ బీభత్సం

మూసాపేట, ఏప్రిల్ 29: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం ఓ ఆటో ట్రాలీ బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చి రోడ్డుపై వెళ్తున్న రెండు కార్లను, రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆటో ట్రాలీ కేపీహెచ్‌బీ నుంచి కూకట్‌పల్లికి వెళ్తుంది. మార్గమధ్యలో పుల్లారెడ్డి స్వీట్స్ వద్ద అదుపుతప్పి రోడ్డుపై వెళ్తున్న రెండు కార్లను, రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు వాహనదారులకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వాహనదారులు ఆటో ట్రాలీ డ్రైవర్‌ను చితకబాదారు. ఆటో ట్రాలీ డ్రైవింగ్ చేస్తున్న హమ్మద్ మద్యం మత్తులో నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. ట్రాలీ డ్రైవర్‌ను డ్రంక్ అండ్ డ్రైవ్ ట్రస్ట్ చేయగా 70 శాతం వచ్చింది. వెంటనే పోలీసులు హమ్మద్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఒడిశా నుంచి సికింద్రాబాద్‌కు..!

గంజాయి సరఫరాదారు అరెస్ట్



సిటీబ్యూరో, ఏప్రిల్ 29(నమస్తే తెలంగాణ): ఒడిశా రాష్ట్రం నుంచి సికింద్రాబాద్‌కు అక్రమంగా గంజాయిని సేకరించి రవాణా చేస్తున్న ఒడిశాకు చెందిన సునీల్ బింధాని అనే అంతర్రాష్ట్ర డ్రగ్‌పెడ్లర్‌ను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రాంగోపాల్‌పేట పీఎస్‌టీమ్ సంయుక్తంగా అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర తెలిపారు. ఒడిశాకు చెందిన సునీల్ బింధాని ఇంటర్‌ను మధ్యలోనే ఆపేసి తమిళనాడు, నాందేడ్‌లోని కాటన్ మిల్లులో పనిచేశాడు. ఆ తర్వాత లాక్డౌన్ సమయంలో తన సొంతూరుకు వెళ్లిపోయి జీవనోపాధికోసం ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ నడిపాడు. అధిక సంపాదన కోసం ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి రైలులో సికింద్రాబాద్‌కు తీసుకొచ్చి ఇక్కడ అమ్మకాలు చేసేవాడని, ఈక్రమంలో రాణిగంజ్ ఎక్స్ రోడ్ వద్ద గంజాయి అమ్మే క్రమంలో పోలీసులు అరెస్ట్ చేశారు. సునీల్ బింధాని నుంచి 1110 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణను అరెస్టు చేస్తున్న పోలీసులు

విద్యార్థుల సమస్యలు పట్టించుకోవాలి

తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రామకృష్ణ

బండ్లగూడ, ఏప్రిల్ 29. ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన స్కాలర్షిప్లను వెంటనే మంజూరు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలిపేందుకు పిలుపునివ్వడంతో ఆయనను రాజేంద్రనగర్ పోలీసులు ఉదయం అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందాల పోటీలకు మూసి సుందరకరణకు కాంట్రాక్టర్లకు నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ముందుకు వస్తుంది, కానీ రాష్ట్రంలోని 14 లక్షలా75 వేల మంది విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్కాలర్షిప్లను చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని, తద్వారా ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజుల బకాలు చెల్లించాలని వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు.

జీడిమెట్లలో యూనియన్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ అవుట్‌రీచ్ క్యాంప్

సిటీబ్యూరో, ఏప్రిల్29, (నమస్తే తెలంగాణ): జీడిమెట్ల ఇండసి ఏరియల్ అసోసియేషన్‌లో యూనియన్ బ్యాంక్ ఎంఎస్ఎంఈ ,కరెంట్ అకౌంట్ సేవింగ్స్ అకౌంట్‌అవుట్‌రిచ్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు జోన్ జనరల్ మేనేజర్ ,డిప్యూటీ జోనల్ హెడ్ సర్వేశ్ రంజన్, జీఐఏ మాజీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై ఎంఎస్ఎంఈల ప్రాధాన్యతపై వివరణ ఇచ్చారు. బ్యాంక్ అందిస్తున్న విస్తృత సేవలను కస్టమర్లకు పరిచయం చేశారు. కార్యక్రమంలో పలువురు వినియోగదారులకు రుణాల మంజూరు పత్రాలను అందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME
★వృద్ధులు, NRI's, లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ 'X' రోడ్, మీన్స్ హోమ్స్. భోజనం, వసతి. 7981467036, 9391039990, 6281125552. NT-336465

TOURS & TRAVELS
★మహాదేవ టూర్స్: అమరనాథ్ + నవదేవి యాత్ర 28 జూన్, ఖామాఖ్య 6 జూన్, కర్ణాటక 21 జూన్, Ac రైలు, వాహనము, రూములు, భోజనములతో @ 9676637578. NT-325311

HOUSE FOR SALE
★రూ. 47,00,000/-లకే ఇండిపెండెంట్ హౌస్ HMDA, RERA, విజయవాడ హైవే & సాగర్ హైవే, ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీ, బ్యాంక్ లోన్. Ph: 6303493745. NT-325253

PLOT FOR SALE
★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీ నగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-336360

WANTED
jobs Apply Now!
★ప్రముఖ కంపెనీలో పని చేయుటకు "సేల్స్ మేనేజర్లు" మరియు "Accountants" (అకౌంటెంట్లు) కావలెను. Qualification: Degree / MBA, Salary: 20,000 + Incentives + Petrol Allowance. Contact: 8096403602. NT-330861

WANTED
★HMDA & DTCP & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS/AGMS/DGMS/GMS కావలెను. 7981217883. NT-325306
★అర్జెంటుగా స్త్రీ/పురుషులు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం కలదు @ L.B.నగర్ & ECIL. సంప్రదించండి: 8639570385, 9392663777, 9246663777. NT-325308
★గార్డెన్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 20 వేలు, Qly: ఇంటర్-డిగ్రీ, ఫ్రీ భోజనం+వసతి కలదు. డ్రీమ్ వ్యాలీ రిసార్ట్, బాకారం, చిలుకూరు బాలాజీ టెంపుల్, Hyd. (Send CV వాట్సాప్). 9000609609. NT-336440

WANTED LECTURERS
★Walk in Interview for Lecturers as per RCI Norms in VV Day College proposed ISITEP (LD) Degree Course from 2025-26 on 30-04-2025 10.00 AM - 3.00 PM. Contact: 9391184884. NT-325313

LEASE/SALE
★New Godown 1800 Sft. with 2 Floor Metal Fabrication with Racks for Sale @ as is where is / Lease @ Gajularamaram. 9000240480 / 7207888295. NT-336482

CHANGE OF NAME
★I, VARTHYA AMBER SING, S/o. Varthya Narayana, R/o. 7-604/2, Subhash Nagar, Qutbullapur, Hyderabad-500 055. My Name VARTHYA AMBER SING as per My Aadhar, PAN and SBI Bank Records. VADOTHYA AMBER SINGH, which is mention in other Records. Both the Names belongs to one and same person only. NT-Mahesh
★I, THONDALADINNE DADAPEER, Aged about 42 years, Govt. Employee in BEML Ltd., Residing at # 41-75/1/1, F.No. 303, Meghana Towers, East Jawahar Nagar, Moulali, Medchal-Malkajgiri Dist., TS-500 040. Changed My Wife Name from THONDALADINNE NAGEENA/T.NAGEENA to SHAIK NAGEENA refer Affidavit Dated 26/04/2025. NT-2065

CHANGE OF NAME
★I, THONDALADINNE DADAPEER, Aged about 42 years, Govt. Employee in BEML Ltd., Residing at # 41-75/1/1, F.No. 303, Meghana Towers, East Jawahar Nagar, Moulali, Medchal-Malkajgiri Dist., TS-500 040. Changed My Son Name from T.MOHAMMAD ESHAN to SHAIK MOHAMMAD ESHAN refer Affidavit Dated 26/04/2025. NT-2067
★I, THONDALADINNE DADAPEER, Aged about 42 years, Govt. Employee in BEML Ltd., Residing at # 41-75/1/1, F.No. 303, Meghana Towers, East Jawahar Nagar, Moulali, Medchal-Malkajgiri Dist., TS-500 040. Changed My Son Name from T.TAHIR HUSSAIN to SHAIK TAHIR HUSSAIN refer Affidavit Dated 26/04/2025. NT-2069
★I, PATAN JAVEEDA KHAN, W/o. Patan Rasul Khan, R/o. H.No. 19-30/1, Thrishul Residency, Goutham Nagar, Medchal-Malkajgiri Dist., Telangana. As per My SSC Certificate, My Name mentioned as P.JAVIDA KHANAM. But, after Marriage My Name Changed as Patan Javeeda Khan mentioned in all My Document for all Record purpose. NT-2071
★I, ANUGU SUDHARSHAN REDDY, S/o. Late Anugu Laxma Reddy, R/o. Plot No. 54, Lecturers Colony, Hayathnagar (M), R.R. Dist., T.G. In My Aadhar & Pan Card my Name is mentioned as ANUGU SUDHARSHAN REDDY & in my Passport YENUGU SUDARSHAN REDDY, have Changed Name in my Passport ANUGU SUDHARSHAN REDDY instead of YENUGU SUDARSHAN REDDY. NT-336442

LOST
★I, SUKHVIR KAUR, D/o. Sukhdev Singh, R/o. H.No. 3-110/C/3, Sai Krupa Officers Colony, Yapral, Alwal Mandal, Medchal-Malkajgiri District-500 087, Telangana State, have Lost My Original Passport bearing No: A3408084, while we were shifting our Residence from Bapuji Nagar (Yapral) to Sai Krupa Colony (Yapral). If anybody found, please Call: 9985480459. NT-00474

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, Cell: 9848077857
రాజేంద్రనగర్ : 9182777805 | ఉప్పల్, కాప్రా : 9182777209 | అడిక్మెట్, పేరేడ్‌పల్లి : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L.: 9182777125 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777808 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఎల్కతుర్తి సభతో బీఆర్ఎస్ శ్రేణుల్లో విజయోత్సాహం

కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్పేట్, ఏప్రిల్ 29 .మహేశ్వరం నియోజకవర్గం పరిధి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడలో నీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గము నుంచి వేదాదిగా తరలివచ్చి వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేసినందుకు నియోజకవర్గ నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మొన్న వరంగల్ లో జరిగిన మీటింగ్ కి మీరు వచ్చిన తీరు కృషి, పట్టుదలకు భవిష్యత్తులో మీ సహకారం ఉంటుందని భావిస్తూ కందుకూరు మండలం అయితే కానీ మహేశ్వరం మండలం అయితే గాని తుక్కుగూడ మున్సిపాలిటీ, జల్ పల్లి మున్సిపాలిటీ మీర్పేట్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు సరూర్నగర్, ఆర్కేపురం డివిజన్ సంబంధించిన ప్రతి ఒక్కరికి అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ స్థాయి కమిటీ కి అందరికీ పేరుపేరునా చేతులు జోడించి ధన్యవాదాలు తెలియజేయజేస్తూ సభను సక్సెస్ చేసినందుకు సదా కృతజ్ఞురాలునని తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఫోన్ చేసి వారి తరపున కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడుఒక కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలంటే పైనున్న నాయకుడితో పాటు కింద ఉన్న జెండా పట్టిన కార్యకర్త కు కూడా ఎన్ని ఆటంకాలు ఎదురవుతాయి అని బాగా తెలుసు, ఐనా ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండా మీ